కర్నూలు I నంద్యాల
వార్త
24 ఫిబ్రవరి , 2024 శనివారం పేజీలు 4

# పోలింగ్ రోజు సైకిల్ గుర్తు, నేనే కనిపించాలి : టీజీ భరత్





**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
రానున్న ఎని నకల్లో పోలింగ్ రోజు ప్రజలకు సైకిల్ గుర్తు, తాను మాత్రమే కనిపించాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలో ఆయన రెండవ విడత సైకిల్‌యాత్ర చేపట్టారు. ఉస్మానియా కళాశాల సమీపంలో టిజీ వెంకటేష్ మైనార్టీ షాదికాన వద్ద నుండి యాత్ర ప్రారంభించి గుమ్మజ్‌లో ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులో తాను చేపట్టిన సైకల్‌యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వసో_ందన్నారు. ఈప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు సతమతమవుతున్నారని టీజీ పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ప్రజల ఆదాయం పెరగాల్సింది పోయి ఖర్చులు విఫరీతంగా పెరిగాయని ఆయన మండిపడ్డారు. తాను గెలిచాక నిరుద్యోగ సమస్యకు పరిశ్రమలు తెచ్చి పరిస్కారం చూపిస్తానని హామి ఇచా ్చరు. చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన మేనిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. సైకిల్ యాత్ర టిజీ వెంకటేష్ మైనార్టీ షాదీఖానా వద్ద నుండి ప్రారంభమై కెఎం ఆసుపత్రి, పీలి మసీద్, గీతా మందిరం, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, కాళమ్మ గుడి, కుమ్మరిగేరి, నాలుగు రస్తాలు, నిమిషాంబ గుడి నూర్ అహమ్మద్ హోటల్ గడ్డ యూనివర్సల్ స్కూల్, మేడం వారి సత్రం బుధవారపేట బ్రిడ్జి, గుడ్‌షప్పర్డ్ చర్చి, కనకదుర్గమ్మ ఆలయం, మహబూబ్ సుభాని మసీద్, మెరిడియన్ ఫంక్షన్‌హాల్, రాజ్‌విహార్ బ్రిడ్జి మీదుగా మౌర్యఇన్ చేరుకుంది.

## బిజెపి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంది

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
భారతీయ జనతాపార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, చెరకు పంటకు గిట్టుబాటు ధరలు పెంచిన ఘనత భారత ప్రధాని నరేంద్రమోడీదేనని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ ్యలు నగరూరు రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని బిజెపి కార్యాలయంలో నగరూరు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న రైతు సమస్యలను నేరవేర్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని తెలిపారు. చెరకు పంటకు పెరిగిన గిట్టుబాటు ధర దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. స్వాతంత్ర్య భారతేదేశంలో దీర్ఘకాలం పాటు దేశాన్ని పాలించి ఘర్షణలను, శత్రువులను కాంగ్రెస్ పార్టీ సృష్టించిందని అభివృద్ధి కొరకు సాంస్కృతిక వారసత్వాల కొరకు కాంగ్రెస్ ఏనాడు పాటుపడలేదని చెప్పారు. ఈకార్య క్రమంలో బిజెఇ ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ మురళీ నాయుడు, బిజెపి అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, వావిలాల శ్రీనివాసులు పాల్గొన్నారు.



# కమలం చుట్టూ..సైకిల్ ఫ్యాన్ ప్రదక్షిణలు..!

- ఎటు తేల్చుకోలేని కమలము
- పొత్తుల కోసం వెంపలాడుతున్న ప్రదానపార్టి నాయకులు..!?

2లో

సాధారణ ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండడంతో ఏపీ రాజకీయాలలో వేడి పెరిగింది. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ బలమైన పార్టీలు రెండు దొందు దొందే అనే రీతిలో కమలం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాయి.. ఒకరి తరువాత మరొకరు ఢిల్లీ చుట్టూ తిరుగు తున్నాయి. అయితే ఇక్కడ ఓటు బ్యాంకు లేకున్నా ఏపీ రాజకీయాలను బిజెపి శాసిస్తుంది. ఒక పార్టీతో పొత్తు పెట్టుకున్న మరొక పార్టీని కాదనగలదా..? రాష్ట్రవ్యాప్తంగా ఆయా పార్టీ అభ్యర్థుల ఎంపికను పక్కనపెట్టి కమలం పార్టీ ప్రసన్నం కోసం నిత్యం తపిస్తున్నాయి... ఒకరు కేంద్ర హెూం మంత్రి తో చర్చిస్తే మరొకరు ప్రధానితో కలవడానికి తపిస్తున్నారు.. ముఖ్యంగా బీజేపీతో పొత్తు కోసం తెలుగుదేశం అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పరితపిస్తుండగా వారి వైపు బిజెపి సానుకూలంగా వ్యవహరిస్తే నా పరిస్థితి ఏమిటో అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రధాని ని కలుస్తున్నారు. వీరిద్దరి పరిస్థితి ఇలా ఉంటే జనసేనని ఢిల్లీ ప్రయాణంతో పెద్ద పజిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు మారిపోయాయి. అయితే తెలుగుదేశం జనసేన పార్టీ ఒత్తు ఖరారు అంటున్నారు. కానీ ఒక్క అడుగు ముందుకు సాగడం లేదు...!

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:**
రెండు ప్రదాన పార్టి కొత్తగా పుంతలు తొక్కుతున్న జనసేన పార్టి బిజేపి చుట్టు తిరుగుతు ంటే బిజేపి మాత్రము ఎటు తేల్చుకోలేక పోతుంది. ముఖ్యంగా ఎపిలో ప్రస్తుతము రాజకీయాలు చాలా గందరగోళంగా ఉన్నాయి. దీనికి కారణము కేంద్రములో ఉన్న బిజేపి పార్టినే అని చెప్పాలి. కేంద్రములో ఉన్న బిజేపి స్థానికంగా ఉన్న పార్టిలను పలెత్తు పాట కూడా అనదు అలాగే ఇక్కడున్న తెలుగు దేశం, వైసిపి కేంద్రములో ఉన్న బిజేపిని ఒక్క సారికూడ దూషించిన డాఖలాలు లేదు. ఒక వేళ స్థానికంగాఉన్న బిజేపి నాయకులతో వైసిపిపై ఉసిగోల్పడము తప్ప వారు మాత్రము ఏ ఒక్క రోజు ఒక్క విషయంలో కూడా తప్పు పట్టలేదు. అలాగే వైసిపిని గద్దెదించాలని బిజేపి పొత్తులో ఉన్న జనసేన మైకులు పట్టుకుని అరవాల్సిందే గాని కేంద్రము మాత్రము జోక్యము చేసుకోవడములేదు. దీనికి తోడు టిడిపితో సీట్ల పంపకము మొదలు పెట్టింది కాని కోలిక్కి రావడము లేదు. స్థానికంగా ఉన్న బిజేపి జనసేనతో పొత్తు ఉంటుంది కాని టిడిపి గురించి మట్లాడ వద్దు అంటుంది. అయితే పలుదఫాలు డీల్లీ వెల్లిన చంద్రబాబు మాత్రము అమిషా పిలిస్తే నేను డిల్లీ వెళ్లాను అంటారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కూడా నెలకు రెండు పర్యాయాలు డిల్లీ వెళ్లుతున్నారు. వెల్లిన ప్రతి సారి నిదుల కోసం వెల్లాను అంటారు మరి ఎవరు దేని కోసం వెళ్లారు అక్కడ ఏమి జరుగుతుంది అనేది తెలియదు. అయితే సింహము సింగిల్‌గా వస్తుంది అంటారు ముఖ్యమంత్రి అలాగే టిడిపి జనసేన లెక్కలు తేల్చాడానికి జగన్ డిల్లీ వెళ్లుతున్నారు అంటారు పవన్ కళ్యాన్, మరి ఎవరిది కరెక్టు అనేది క్లారిటీ రావడములేదు. అయితే బిజేపి లక్ష్యం మాత్రము వేరే విదముగా ఉందని తెలుస్తోంది. బిజేపి సీట్లు 400టార్గెట్‌గా పెట్టుకుంది. అయితే దక్షణాది నుండి అదిక సీట్లు రావాలని వారి వాదన ఎపిలో ఇప్పుడు టగ్ అఫ్‌ర్ వార్ నడుస్తుంది. వైసిపి ఒక వైపు తెలుగుదేశం -జనసేన మరొక వైపు కురుక్షేత్రములో దళాలు మొహరించినట్లుగా మొహ రించారు. అయితే ఎపిలో బిజేపికి ఒక్క సీటు కూడా లేదు రాబోదు కూడా అయితే వచ్చే ఎన్నికల్లో యంపి స్థానాలు ఎలాగైన చెప్పుకోదగ్గ సీట్లు సాదించాలని వారి ఉద్దేశ్యం. దీని కోసం ఒంటరిగా కాని...

## 25న ఏపీపీఎస్ పబ్లిక్ పరీక్షలకు 44 పరీక్షా కేంద్రలు ఏర్పాటు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లాలో ఏపీపీఎస్సి గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఈనెల 25న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డిఆర్వో పద్మజ తెలిపారు.. శుక్రవారం కలెక్టరేట్‌లో డిఆర్వో ఆధ్వర్యంలో అధికా రులతో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఏపీపీఎస్సి సెక్షన్ అధికారి, లైసన్ అఫీసర్, చీఫ్ సూపరింటెండెంట్, డిఎంఅండ్‌హెచ్ఓ, పోలీస్, ఎపీఎస్పీడిసిఎల్ అధికారులు పాల్గొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 లోపు పరీక్షకు హాజరు కావానలి ఎలాంటి మాస్‌కాపీయింగ్ జరిగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కేంద్రమైన నంద్యాల్లో 23 సెంటర్లను, ఆళ్లగడ్డలో 8 సెంటర్లను, డోన్‌లో 3 సెంటర్లను, కోవెలకుంట్లలో 1, ఆత్మకూరులో 1, నందికొట్కూరులో 1లతో పాటు ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, శాంతిరాం ఫార్మసీ కళాశాలల్లో బనగానపల్లె 3 సెంటర్లను ఏర్పాటుచేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నాటుసారా తయారు చేస్తే ఉపేక్షించేది లేదు

**కొత్తపల్లి, పిబ్రవరి23, ప్రభాతవార్త :**
మండలంలో నాటు సారా తయారు చేసిన అమ్మిన ఉపేక్షించేది లేదని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి యస్ఐ హరిప్రసాద్ హెచ్చరించారు. నల్లమల్ల అటవీ ప్రాంతం వీరాపురం గ్రామ ఉత్తర దిక్కు సోలార్ కుంట సమీపంలో నాటుసారా బట్టిలపై సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాటు సారా తయారు చేసిన అమ్మిన ఉపేక్షించేది లేదని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అటువంటి వారిపై రౌడి
షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం రాబడిన సమాచారం మేరకు నల్లమల్ల అటవీ ప్రాంతం వీరాపురం గ్రామ ఉత్తర దిక్కు సోలార్ కుంట సమీపంలో నాటుసారా బట్టిలపై సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులకు చెందిన సుమారు 5200 లీటర్ల బెల్లం వూటను ద్వంసం చేశామన్నారు. దీనితో పాటుగా 20 లీటర్ల నాటు సారాయి సీజ్ చేశామని మట్టి కుండలను 25 ప్లాస్టిక్ డ్రమ్ములను ద్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రసాద్ నాయక్, హరినాథ్, నభి పాల్గొన్నారు.



# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు

**: రాయలసీమ ప్రజలు గర్వపడే విషయం - మంత్రి బుగ్గన**

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
బ్రిటిష్ వారితో పోరాడిన తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి జ్ఞాపకార్థంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం రాయలసీమ ప్రాంత ప్రజలందరూ మొత్తం గర్వపడే విషయమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ పరిధిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్ర దేశమంతటా తెలియాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో గొప్ప ఆలోచన చేసి కేవలం ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భారతదేశం అంతట కూడా స్వాతంత్రం కోసం పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు అని తెలిసేలా విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం పేరు పెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా ఎయిర్పోర్ట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి





విగ్రహాన్ని కూడా ఆవిష్కరించడం జరిగిందన్నారు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ ప్రాంతానికి నీటిపారుదల ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయుటకు సహకరించారని, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ 11 వేల క్యూసెక్ లు వచ్చే వాటిని 44 వేల క్యూసెక్ లకు పెంచడం జరిగిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్ కెనాల్ లను కూడ పూర్తి చేయుటకు కృషి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు విగ్రహాలను ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, పార్క్, మెయింటెనెన్స్ గ్రీన్ కో ప్రాజెక్ట్ వారు చేస్తున్నారన్నారు. గ్రీన్ కో వారు ప్రపంచంలోనే అతిపెద్ద పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్వహిస్తున్నారని, ఒకపక్క సౌర విద్యుత్తు, మరోపక్క వాయు విద్యుత్తు వాటితో పాటు నీటితో విద్యుత్ జనరేట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, గ్రీన్ కో డెప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ శ్రీనివాస నాయుడు, ఓర్వకల్లు జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఓర్వకల్ ఎంపీపీ తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు సిద్ధం.. పుస్తకాలతో యుద్ధం..!

- విద్యార్థులకు మొదలైన పరీక్షల జ్వరం..
- మార్చి 1న ఇంటర్ పరీక్షలు..18 నుండి పది పరీక్షలు..
- ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు..
- గ్రేడింగ్ నుంచి శాతంకు మార్కులు మార్పు..

"పరీక్షలకు విద్యార్థులు సిద్ధం అవుతున్నారు.. ఇందులో భాగంగా పుస్తకాలతో యుద్ధం చేస్తున్నారు..ముఖ్యంగా ప్రశ్నలకు సంబంధించి సరైన సమాధానాలు రాసేందుకు కుస్తీ పడుతున్నారు..ఇంత వరకు జరిగిన పాఠ్యాంశాలను నెమరు వేసేందుకు విద్యార్థులను సిద్ధం చేసే దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు..ఈ నెల 5వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ కూడా ముగిసిపోయాయి.. ఇక మిగిలింది పరీక్షలు మాత్రమే"..

**కోసిగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
ఇక ఉమ్మడి జిల్లాలో పది, ఇంటర్ పరీక్షల్లో ముందంజలో నిలిచే దిశగా అధికారులు కసరత్తు ప్రారంభించారు.. ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో గంట ముందు విద్యార్థులను అనుమతిస్తారు.. పరీక్ష సమయం ప్రారంభం కాగానే బోర్డు నిబంధనల మేరకు పరీక్షలను నిర్వహిస్తారు.. ఇంటర్ ప్రాక్టికల్స్ రెండు విడతల్లో నిర్వహించారు.. మొదటి విడత ఈనెల 5 నుండి 10 వరకు, రెండో విడత ఈ నెల 20వ తేది వరకు జరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు.. ఇక మార్చి 1వ తేది నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు..పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభమవుతాయి..ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరీక్షలు ముందుగానే ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.. మార్చి ఒకటి నుండి 20వ తేది వరకు పరీక్షలు నిర్వహిస్తారు.. ఉదయం 9 గంటల



నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షలకు జిల్లాలో దాదాపు 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం.. ఈ కేంద్రాలలో సుమారు 45 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలుస్తోంది.. గత సంవత్సరం కంటే కాస్త ముందుగానే టైం టేబుల్ సిద్ధమైంది.. 2లో

**పది పరీక్షలు:** ఉమ్మడి జిల్లాలో పది పరీక్షలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.. మార్చి నెల 18 నుంచి ప్రారంభం కానుండగా, అందుకు సంబందించి ఏర్పాటు పూర్తి చేసినట్లు ఎస్ఎస్సీ బోర్డు అధికారులు తెలుపుతున్నారు.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండగా, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా..

# ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధం - తహశీల్దార్ బాబు

- : 5వేల కొత్త ఓటర్లు నమోదు
- : త్వరలోనే ఓటరు కార్డులను పంపిణి చేస్తాం
- : మొత్తం 226 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు
- : శ్రీశైలం నియోజకవర్గంలో 1,95,396 ఓటర్లు
- : ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు..ఉన్నతాధికారులు

**ఆత్మకూరు ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో జరగబోయో ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తహశీల్దార్ బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారుల ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఎన్నికలు జరిపేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నామని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 226 పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఓటరుల జాబితా 1,95,396మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో పురుషులు 95,500మందికి పైగా ఉన్నారని, మహిళలు 99,794మంది, ట్రాన్స్ జెండర్స్ 43మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. 18 నుంచి 19 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు కొత్తగా 5,258మంది ఓటర్లు నమోదు చేసుకున్నారన్నారు. త్వరలోనే జరగబోయో ఎన్నికలకు మండల అధికారులు



అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వివరించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ఎన్నికల టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి టీమ్‌లో 5 మందిని అధికారులను నియమించడం జరిగిందని చెప్పారు. ఎన్నికల పర్యవేక్షణ కొనసాగించే విదంగా నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకున్న ఓటర్లకు ఐడి కార్డులు పోస్టల్ ద్వారా వచ్చినప్పటికి అధికారికంగా త్వరలోనే కొత్తవారికి ఓటరు ఐడి కార్డులు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తాం

**: వైసీపీ నాయకుల స్వలాభం కోసమే మున్సిపాలిటీ కార్యాలయ తరలింపు : మాండ్ర**




2లో

**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి, 23, ప్రభాతవార్త :**
నందికొట్కూరు మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ హయాంలో కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపాలిటీ కార్యాలయం ఉన్నచోటనే చాలా స్థలం ఉందని, ఎంత విశాలమైన భవనాలు కట్టాలన్నా స్థలం సరిపోతుందన్నారు. అయితే వైసీపీ నాయకులు తమ స్వలాభం కోసం తమ రియల్ ఎస్టేట్ వ్యాపారం పెంచుకునేందుకు పట్టణానికి దూరంగా ఉన్న ప్రాంతంలో నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు ఏమి చేశారని, ప్రభుత్వ కాలపరిమితి ముగిసే చివరి రోజుల్లో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం తరలించి, ఎక్కడో నిర్మిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అందుబాటులో ఉన్న కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా ఏర్పాటు చేస్తామనడం భావ్యం కాదన్నారు. గతంలో ఆళ్లగడ్డలో..

## నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు కింద 8 వేల ఇళ్ళపట్టాల పంపిణి

**- జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు**

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:**
నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కార్యక్రమం కింద పేదల పేరిట రిజిష్టర్‌చేసిన 8 వేల ఇళ్ళపట్టాలను జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు లబ్దిదారులకు పంపిణి చేశారు. శుక్రవారం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు రిజిష్టర్ చేసిన ఇంటిపట్టాల కన్వేయన్స్ డిడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టరు, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టరు ఖాజీ అబుల్ కలాం తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టరు లబ్దిదారులకు రిజిష్టర్ చేసిన కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ళపట్టాల పత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి మల్లికార్జునరెడ్డి, తహాశీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## 26న శ్రీకోట వీరభద్ర మల్లికార్జునస్వామి ఆలయాలలో.. విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
ఈ నెల 26న పట్టణంలోని శ్రీకోట వీరభద్ర మల్లికార్జున స్వామి ఆలయం నందు శ్రీగణపతి, శ్రీసుబ్రమణ్య, వీరభద్రస్వామి, నంధీశ్వర, నాగదేవత, నవగ్రహా, మహాలక్ష్మి, సర్వతి, పార్వతీ సప్తమాతృక, మల్లికార్జున శివలింగం, ధ్వజస్థంభం, బలిపీఠ గోపుర కలశ, యంత్ర విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించ బడుతుందని వీరశైవ సంఘం కమిటీ వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందికొట్కూరు చేరుకున్న విగ్రహాలకు శ్రీసుంకు లాపరమేశ్వరీదేవి ఆలయం నుండి సాంప్రద యబద్దంగా మహిళలు కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. 24న గంగాపూజ, గోపూజ, ఆలయ యాగశాల ప్రవేశం, గణపతిపూజ శైవ పుణ్యాహావాచనం, అఖండా దీపారాధన, సాయం త్రం అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, వాస్తు హోమం, సుబ్రమణ్యం హోమం, 25న రుద్ర హోమం, వీరభద్ర హోమం, నంధీశ్వర హోమం, నూతన విగ్రహాలకు మహాస్నపనం, విశేష అభిషేకాలు, 26న శ్రీష.బ్ర.శ్రీ108 చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల ఆశీస్సులతో జ్ఞాన జ్యోతి శ్రీమల్లికార్జుశాస్త్రీ, శ్రీశివప్రసాద్‌స్వామి శ్రీశైలం దేవస్థానం ప్రధాన అర్చకులు ఆశీర్వాదాలతో వీరశైవ సంఘం పురోహితులు బి.యం.మల్లికార్జునయ్య ఆధ్వర్యంలో యంత్ర విగ్రహాలకు అభిషేకం, పీఠ సంస్కారం, ఉదయం 9.25 ని.మి.ల నుండి 10.15 వరకు మేషలగ్న శుభ పుష్కరాంశం నందు యంత్ర విగ్రహా ప్రతిష్టాపన జరుగుతందని నిర్వాహాకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ వీరభద్ర మల్లికార్జున దేవాలయం వీరశైవ సంఘం పెద్దలు తెలిపారు.

# ఫోర్‌లైన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**చాగలమర్రి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని గుంటపాలెం వీధిలో ఫోర్‌లైన్ మండలస్థాయి టోర్నమెంట్ పోటీలను జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,కొలిమి మహబూబ్ బాషా,ఎంఎస్ సమియుద్దీన్,ఎంఎస్ అజీమొహిద్దీన్,సున్నీలు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు రియాజ్,ఇమామ్‌బాషా,సర్ఫరాజ్,గఫార్‌లు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు వివిధ ప్రాంతాల నుండి 30జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు.ఇందులో మొదటి బహుమతి రూ.20వేలు కొలిమి బ్రదర్స్,రెండవ బహుమతి ఎంబి ఎల క్ట్రానిక్స్ షాప్ యజమానులు ఇర్షాద్,ఖాసీమా రూ.10వేలు,మూడవ బహుమతి సోను,సిరాజ్ రూ.7వేలు,నాల్గవ బహుమతి ఆకుల ఇర్షాద్ రూ.4వేలు,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎస్.గౌస్,బి.గౌస్ రూ.3వేలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ టోర్నమెంట్ ఆదివారం వరకు కొనసాగుతుందని చివరి రోజు దాతలతో బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీ దాదాపీర్,కాంట్రాక్టర్ బికారి,మదార్‌సా,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ గోపినాథ్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా పదవిబాధ్యతలు చేపట్టిన గోపినాథ్‌రెడ్డిని ఏపీ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో సన్మానించారు.శుక్రవారం కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య మాదిగ,గౌరవాధ్యక్షులు బాలకంబయ్య,రామాంజనేయులు,పెద్దయ్య,పెట్నికోట శ్రీనివాసులు,సుబ్బరాయుడు,వీరయ్య,సిద్దయ్య తదితరులు సీఐని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గడివేముల తహసీల్దార్‌గా జమానుల్లాఖాన్

**గడివేముల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** ఎన్నికల బదిలీల్లో భాగంగా గడివేములలో పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు గత 15 రోజులక్రితం చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో పనిచేస్తున్న టి.ఆర్. జమానుల్లాఖాన్ గడివేముల మండలానికి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంఆ ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు చెప్పారు. స్వస్థలం అనంతపురం జిల్లా అని చెప్పారు.

# ఉద్యోగులు తలపెట్టిన చలో విజయవాడ

**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని యూటీఎఫ్ నంద్యాల జిల్లా సహ అధ్యక్షులు కె.సత్యప్రకాష్,యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు ఎన్.ప్రతాప్‌లకు బనగానపల్లె పోలీస్ సిబ్బంది నోటీసులు అందించడం అన్యాయమని వారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీజేఏసీ ఈనెల 27వ తేదిన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి ఆంక్షలు విధించడం సరికాదన్నారు.ఒక వైపు చర్చలకు పిలుస్తూనే మరోవైపు నోటీసులు అందించడం ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను యూటీఎఫ్ పక్షాన ఖండిస్తున్నమన్నారు.ఏప్రిల్‌లో జరగబోయే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే వారి ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్‌ను రద్దుచేసి ఆర్థిక బకాయిలను సకాలంలో చెల్లిస్తామని వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తారో వారికే మా ఓటు,మా కుటుంబ సభ్యుల ఓటు అని తెలిపారు.పోలీస్‌శాఖ ఉద్యోగ,ఉపాధ్యాయులను వేధించడం మానుకోవాలన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని గత కొన్ని సంవత్సరాలుగా లోఓల్టేజి విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న ఖాజీవాడ ప్రజలకు శు క్రవారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా కుమ్మరి సురేష్ మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు,రోడ్డు వెడల్పు కార్యక్రమంతో కరెంట్ స్థంబాలు మార్చడం,వివిధ పనులతో బిజీగా ఉన్న విద్యుత్ అధికారులు ఏడీ,ఏఈ శ్రీనివాసులు ఖాజీవాడ కాలనీ ప్రజలు విద్యుత్ సమస్యలతో పడుతున్న ఇబ్బందులను కుమ్ మరి సురేష్ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాసులుకు త్వరగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ఖాజీవాడ కాలనీ ప్రజల విద్యుత్ సమస్యను తీర్చాలని సూచించడంతో విద్యుత్ అధికారులు కొత్త స్థంబాలు,కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసి కాలనీవాసుల లో ఓల్టేజి సమస్యను తీర్చడం జరిగిందన్నారు.దీర్ఘకాలికంగా ఉన్న లో ఓల్టేజి సమస్యను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తీర్చడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు,ఏఎల్ఎం వెంకటరామిరెడ్డి,జేఎల్ఎం మురళీ,వార్డుమెంబర్ మరియు కన్వీనర్ సురేష్,మాబాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ మిస్సింగ్ - కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన పరదేశి చంద్రకళ అనే మహిళ తన ఇరువురు కుమార్తెలతో కలిసి తప్పిపోయినట్లు చంద్రకళ తల్లి చిన్న వెంకటమ్మ ఫిర్యాదు చేసిందని కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి శుక్రవారం వెల్లడించారు.గురువారం సాయంత్రం ఇంట్లో నుండి సరుకుల కోసం బజారుకు వెళ్లి వస్తానని చంద్రకళ ఆమె కూతుర్లు వర్షిణి,ప్రణవీలను తీసుకుని బయటకు వెళ్లిందని శుక్రవారం సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో తల్లి వెంకటమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

**బనగానపల్లె, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** మార్చి 3వ తేదిన చేపట్టబోయే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు తెలిపారు.బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బనగానపల్లె మండల పరిషత్ పొదుపు భవనం నందు డాక్టర్ శివశంకరుడు,ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పల్స్‌పోలియో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివశంకరుడు,నల్లగట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలువేసి పోలియోరహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని వారు సూచించారు.అదే విధంగా ఆశావర్కర్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిఒక్కరు కూడా గృహలను సందర్శించి 5 సంవత్సరాలలోపు పిల్లలు ఎంత మంది ఉన్నారని తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహేల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు,ఎంఎల్‌హెచ్‌పీఎస్,సీడీపీవో ఉమామహేశ్వరమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,ఏఎన్ఎంలు ,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి తుగ్లక్ పాలనలో ప్రజలు విసిగిపోయారు

-ప్రజలు రామరాజ్యాం కావాలంటున్నారు

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్ర ప్రజలు రామరాజ్యం కావాలని, రాక్షస పాలన నుంచి విముక్తికోరుకుంటున్నారని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. బిజెపి ప్రజాపోరు యాత్రలో భాగంగా మండల పరిధిలోని గుంతనాలు, మిట్నాల, పుసులూరు, పాండురంగాపురం, బాపూజీనగర్, చాపిరేవుల, ఆటోనగర్, వెంకటేశ్వరపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వా ్యప్తంగా ప్రజలందరు రామ రాజ్యం కావాలని, రాక్షస పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోడిగుడ్లపై స్టిక్కర్లు అంటించుకున్న నికృష్టుడు, నీచుడని ఆరోపించారు. పక్షికి గూడు ఉంటుంది, పిల్లవానికి అమ్మ ఉంటుంది, రాజధాని లేని రాష్ట్రాన్ని చేసి పై పెచ్చు ఒక రాజధాని కట్టలేని జగన్ మూడు రాజధానులు కడతారని చెప్పడం పిచ్చితుగ్లక్ చేష్టలే అన్నారు. రాముడి విగ్రహ ప్రతిష్టకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇంటిపై జెండాలు పెట్టారని రామరాజ్యం కావాలన్నదే ప్రజల అభిమతం అన్నారు. బిజెపి ప్రభుత్వంలోనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, లైట్లు, రోడ్లు, కాల్వలు, ఉచిత గ్యాస్, ఫించన్లు, ఉచిత బియ్యం అందించారన్నారు. శిల్పా కుటుంబం వారంలో ఒకరోజు వచ్చి హడావిడి చేసి ఫోటోలకు పోజులు తప్ప గ్రామాల్లో అభివృద్ధి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే బీహార్‌ను తలపిస్తోందన్నారు. బిజెపికి రాష్ట్రంలో అధికారం ఇస్తే రామరాజ్యం చూస్తారన్నారు. ఈకార్యక్రమంలో ప్రసాద్‌రావు, శివ, నరసింహ గౌడ్, ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ గురు బ్రహ్మ, నంద్యాల పట్టణ అధ్యక్షులు కొశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామాలు

**ఆలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వైకాపా పార్టీలో తాము మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆలూరు మాజీ వైసిపి మండల కన్వీనర్ వీరేష్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ వీరేష్,వైకాపా నాయకులు బొగ్గుల ఈరన్న,హనుమయ్య,బీరప్పలు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను ఆయన అనుచర వర్గాన్ని ఆలూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అవమానాలకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామయ్య, పార్టీ పరిశీలకులు రామసుబ్బారెడ్డిలు రోజు ఆలూరుకు వస్తున్నారు తప్ప ఆలూరులో పరిస్థితి ఏ విధంగా ఉందో అన్న విషయాన్ని మాత్రం పరిశీలించకుండ వారు వచ్చిన పని చూసుకుని వెనుతిరిగి పోతున్నారన్నారు. వారి ప్రవర్తనలో మార్పు వచ్చి పార్టీ విజయం కోసం అందరిని సమన్వయ పరిచి పార్టీకి పనిచేయాలని ఆదేశిస్తే తప్ప ఆలూరులో వైకాపా పార్టీ విజయవంతం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర,జిల్లా నాయకులు పార్టీ మనుగడను దృష్టిలో ఉంచుకుని వైకాపా నాయకులందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చి పార్టీ విజయం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మంత్రి జయరాంకు పార్టీ టికెట్ ఇవ్వకుండ అవమానించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాము మనస్థాపానికి గురై తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

# పరీక్షలకు సిద్ధం..పుస్తకాలతో యుద్ధం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టింది.. కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు.. పరీక్షలకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, నిమిషం ఆలస్యమైనా అనుమతి ఇవ్వరని అధికారులు ధ్రువీకరిస్తున్నారు.. ఈ సారి ఉమ్మడి జిల్లాలో 70వేలకు పైగానే విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా, వీరి కోసం 400 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతున్నారు..ఇక పరీక్ష కేంద్రాలకు సంబందించి 120 బీ కేటగిరి సెంటర్లు, 200 సీ కేటగిరి సెంటర్లు ఉంటాయి.. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.. ఇక పరీక్షల ఫలితాలకు సంబందించి గతంలో మాదిరిగా గ్రేడింగ్ కాకుండా శాతాన్ని బట్టి మార్కులను నిర్ణయిస్తారని అధికారులు తెలుపుతున్నారు.. గ్రేడింగ్‌లో ఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు వచ్చాయనేది తెలియక తికమక పడే అవకాశం ఉన్నట్లు అందుకే సబ్జెక్టుల వారీగా మార్కులను ఇస్తూ వాటికి మొత్తం మీద శాతాన్ని నిర్ణయించే దిశగా బోర్డు అధికారులు సిద్దం చేస్తున్నారని తెలుస్తోంది..

# ఈనెల 23 నుండి 25 వరకు ఏపీటిపిఓ కన్సోర్టియం సామర్థ్య వికాస కార్యక్రమం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ఈనెల 23 నుండి 25వ తేది వరకు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీటిపిఓ కన్సోర్టియం సామర్థ్య వికాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఏపీఎస్‌సిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రముఖ కంపెనీ డైరెక్టర్లు, సిఈఓలు, హెచ్ఆర్ మేనేజర్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. సైంట్ కంపెనీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా.బివిఆర్ మోహన్‌రెడ్డి, సిసిసి డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు నాగవీర్, రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ సుదీర్ ప్రేమ్ కుమార్ తదితరులు విశిష్టి అతిథులుగా హాజరయ్యారు.ఈసందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలను నేటి సమాజస్థితికి సన్నద్ధం చేసే విధానాలు చక్కగా వివరించారు. ఈకార్యక్రమంలో వివిధ కళాశాలల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అఫీసర్లు పాల్గొన్నారు. నిర్వాహక ప్రముఖులు కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి సుబ్బారెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అఫీసరు డా.బి వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

# రానున్నది టిడిపి ప్రభుత్వమే..

**తుగ్గలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని బాటతాండ,మీటి తాండ,(బోడి బండ తాండ) గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెఈ శ్యాంబాబుకు ఆ గ్రామాల స్థానిక టిడిపి నాయకులు రాము నాయక్,తిరుపాల్ నాయక్‌లతో పాటు మరింతమంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆ గ్రామాలలోని ఇంటింటికి వెళ్లి తెదేపా మేనిఫెస్టోను అందచేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు,ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు నిండిన మహిళకు రూ.1500లు,ప్రతి ఇంటికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. వాటితో పాటు మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు,మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షులు వెంకటరాముడుచౌదరి,ఉప్పర్లపల్లి అప్పవేణు, బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్,తిమ్మయ్య చౌదరి,డీలర్ సుంకన్నతో పాటు మరింతమంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతిపిత అమరజీవి విగ్రహాలను ఆవిష్కరించిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**– జాతిపిత మహాత్మగాంధీ,అమరజీవి పొట్టిశ్రీరాముల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం...**

**డోన్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని పాతబస్టాండ్‌లో జాతిపిత మహాత్మగాంధీ,కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాముల విగ్రహాలను శుక్రవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత,అమరజీవి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామన్నారు.ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) ప్రభుత్వంలో గాంధిజీ కలలు కన్న గ్రామస్వరాజ్యంను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో సచివాలయం,వాలంటరీ వ్యవస్థ ద్వార సేవలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా అమరజీవి ఆంధ్రరాష్ట్రంకై అసువులు బాసిన విషయం పొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లాను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,రాష్ట్ర మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు,డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, డోన్ మునిసిపల్ ఛైర్మెన్ సప్తశైలరాజేష్,డోన్ మునిసిపల్ వైస్ ఛైర్మెన్లు జాకీర్‌హుస్సేన్,వెంకట హరికిషన్,డోన్ వైకాపా నాయకులు మల్లెంపల్లి రామచంద్రుడు,డోన్ మునిసిల్ కౌన్సిలర్లు దినేష్, ఉమామహేశ్వరి,డోన్ మునిసిపల్ కమీషనర్ జయరాం,అధికారులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జయహో బిసిని జయప్రదం చేయండి

**పత్తికొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కర్నూలులో సుంకేసుల రోడ్డు నందు ఉన్న ఎంఆర్‌సి ఫంక్షన్‌హాల్ నందు ఈ నెల 25న జరుగు జయహో బిసి జిల్లా వ్యాప్త బిసి చైతన్య సదస్సును జయప్రదం చేయాలని పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కర్నూలులో జరిగే జయహో బిసి సభకు అన్ని నియోజకవర్గాలలో ఉన్న తెదేపా నాయకులు,కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. బిసిల అభ్యున్నతి కోసం నారా చంద్రబాబునాయుడు అహర్నిషలు కృషి చేస్తున్నారని పార్టీల బిసిలకు పెద్దపీత వేసి బిసిల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా బిసిలకు పెద్దపీత వేయడం జరుగుతుందన్నారు. అధికార పక్షం మాటలు నమ్మి ఇంకోసారి మోసపోవద్దని ఆయన బిసిలకు తెలియజేశారు.

# పింజారి సుల్తాన్ వారి సుభాన్ తల్లి మృతి

**కౌతాళంరూరల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** కౌతాళంలో పింజారి సుల్తాన్ వారి సుభాన్ తల్లి శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మంత్రాలయం సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య గ్రామానికి వెళ్లి బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాన్ తల్లి మృతి బాధాకరమన్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ నాయకులు నీలకంఠరెడ్డి, ముక్కన్న, రమేష్, కార్తికి చంద్రన్న, మారెప్ప, యువకులు కృష్ణ, అమ్ముమవలీ, షేక్, నాగరాజు, టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పట్టణ ప్రజల దాహార్తీని తీర్చేందుకు చర్యలు ముమ్మరం

**ఆత్మకూరు ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** వేసవి కాలంలో పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీదు ముమ్మరంగా చర్యలు తీసుకున్నారు. పలు వార్డులలో ప్రజలకు సరైన సమయంలో త్రాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకోని పాతబోర్లు, చేతి పంప్పులు మరమ్మత్తుల పనులు శరవేగంగా కొనసాగిస్తున్నారు. పట్టణ ప్రజలకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 24వార్డుల పరిధిలో ప్రతి రోజు స్పేషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్న కాలనీలకు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా సాగునీటి సరఫరా చేస్తున్నారు. పట్టణ ప్రజల దాహార్తీని దృష్టిలో ఉంచుకోని ముందస్తు చర్యలు మున్సిపల్ అధికారులు, చైర్మన్, కమీషనర్ ముమ్మరంగా చేపడుతున్నారు.

# భారత ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా ఆమలుచేయండి-జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ఖచ్చితమైన నిఘా వుంచి ప్రతి విషయాన్ని నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మోడల్ కోడ్ అఫ్ కండక్టు ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, విడియో సర్వైలెన్స్ టీమ్స్, విడియో వ్యూనింగ్ బృంద అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీహాల్‌లో సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఎంసిసిటి, ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి టిమ్‌లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో అధికారుల పాత్ర కీలకమైందని భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ.తప్పక పాటించి విధులు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా టీమ్‌లు ఏర్పాటు చేశామని జిల్లాస్థాయిలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో పూర్తి అవగాహన పొంది ప్రతి సందేహాన్ని నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక అయా టీమ్‌ల అధికారులు అన్నివిధాల సన్నద్ధమై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కఠినంగా అమలుచేయాలన్నారు. నిరంతరం ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో శాంతిభద్రతలు పక్కాగా అమలుపరిచేందుకు ఎస్ఎస్టి, విఎస్టి, వివిటి, ఎఫ్ఎస్టి మరియు ఎంసిసి టీమ్ అధికారులు పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్టు ఎన్నికల నోటిఫికేషన్ నుంచే అమలులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిఆర్వో పద్మజ, ఎంసిసి టీమ్ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తాం

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆర్టీసీ బస్టాండ్‌ను పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయడంతో ప్రజలు బుద్ధి చెప్పారని, ఇక్కడ కూడా వైసీపీకి అదే గతి పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, ప్రస్తుతం మున్సిపాలిటీ కార్యాలయం ఉన్న చోటనే అధునాతన కార్యాలయ భవన నిర్మాణం చేపడుతామని, మున్సిపల్ కార్యాలయం తరలించే ప్రసక్తే ఉండదన్నారు. వైసీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరుగకపోవడంతో ఆ పార్టీ నాయకులకు అభద్రతాభావం పెరిగిందని, దీంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తాము వైసీపీలో చేరుతున్నట్లు అసత్య ప్రచారానికి ఒడి గట్టారన్నారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని, వచ్చే ఎన్నికల్లో తెదేపా జెండా ఎగురవేస్తామన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులను గాలికి వదిలేసిన వైసీపీ నాయకులను ప్రజలు తప్పు పడుతున్నారన్నారు. మూడు టీఎంసీలు నీటి నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్న ఈ రిజర్వాయర్‌లో వైసీపీ నిర్వాక ంతో చుక్క నీరు నిల్వ లేకుండా చేశారన్నారు. ప్రజలు, రైతులు, మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే రిజర్వాయర్‌ను పట్టించుకోని వైసీపీ నాయకులు ప్రజల మధ్యన ఉండే కార్యాలయాల తరలింపునకు మొగ్గు చూపడం వారికి ప్రజల మీద ఉన్న సంక్షేమం ఏపాటిదో అర్థం అవుతుందన్నారు. వచ్చే వేసవిలో నియోజకవర్గంలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం వుందని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు కళ్లు తెరిచి రిజర్వాయర్‌లు, సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, పోతురాజు కుంటతో పాటు పలు కుంటలను నీటితో నింపే ప్రయత్నం చేయాలని సూచించారు. రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని ముచ్చుమర్రి ఎత్తిపోతల సమీపంలో కెసికి అవకాశం ఉన్నంత వరకు నీరు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, విజయవాణి హైస్కూల్ డైరెక్టర్ రామిరెడ్డి, టీడీపీ నాయకులు మాంద్ర సురేంద్రనాథరెడ్డి, గిరీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, మోహన్‌రెడ్డి, జాకీర్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న కర్నూలులో వికలాంగుల సింహ గర్జన

**గోనెగండ్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ఈనెల 29వ తేదిన కర్నూలులో వికలాంగుల హక్కుల సాధనకై,డిమాండ్ల సాధనకై చేపట్టిన వికలాంగుల సింహ గర్జన సభను ప్రతి ఒక్కరు వికలాంగులు అందరూ కలిసి జయప్రదం చేయాలని గోనెగండ్ల వికలాంగుల సంఘం నాయకులు కోరారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని వికలాంగుల సింహ గర్జన సభకు సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కులను,డిమాండ్లను పోరాడి నెరవేర్చుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. కావున ప్రతి వికలాంగుడు ఈనెల 29వ తేదిన కర్నూలులో జరిగే సింహ గర్జన సభకు భారీ స్థాయి లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.సభ ప్రాంగణం నందు ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వికలాంగులు రాముడు,రంగన్న,నరసింహుడు,రంగేష్,గోవింద్, సన్నప్ప,భాషా,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి, ఆర్‌టీఓ జీవీ.శివారెడ్డిలు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల్లో ప్రమాదకర మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా గుర్తించిన బ్లాక్ స్పాట్లల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని నిర్లక్ష ్యం వహించడం పట్ల జాతీయ రహదారి అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా పనులను పూర్తి చేసి సంబంధిత నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వై.జంక్షన్ నుండి ఐటీసీ వరకు లైటింగ్ లేని కారణంగా రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే కుందూనది, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వంటి రద్దీ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు తమకు అప్పగించిన విధులను మొక్కుబడిగా చేయకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జాతీయ రహదారలపై ఒక్క ప్రమాదం జరగలేదన్న ఆత్మసంతృప్తి ఎన్‌హెచ్ అధికారులకు ఉండాలన్నారు. సంబంధిత అంశాలను నెలరోజుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ గుర్తింపు సూచికలు ఏర్పాటు చేయాలని, రహదారుల వెంట ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇలాగే వ్యవహరిస్తే టోల్‌గేట్ మూసివేతకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ఫుట్‌పాత్‌లపై దుకాణదారులు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడం ద్వారా పాదాచారులు ఫుట్‌పాత్‌లపై వెళ్లడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ఇందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి వెంట పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని గత రెండు సంవత్సరాల కాలంలో భద్రతా చర్యలుచేపట్టడం వల్ల ప్రమాదాల బారిన పడిన మరణాల సంఖ్యను తగ్గించగలిగినట్లు తెలిపారు ఈసమావేశంలో డీఎస్పీలు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంతోనే మానవ జీవితం పావనం..

:-భక్తి శ్రద్ధలతో శ్రీ సిద్దారుధా స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు..

**కోసిగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పాప పంకిలమైన ఈ విశ్వంలో మానవ జీవితం ఆధ్యాత్మికతతోనే పావనం అవుతుందని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి నడుచుకుంటే జీవితం ధన్యమవుతుందని, పరమపూజ్య గురువులైన అభినవ సిద్ధారుఢా మహా స్వామి, శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వాములు అన్నారు. శుక్రవారం రాత్రి కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో ఉన్న శ్రీ సిద్దారుఢా స్వామి దేవాలయంలో అష్టమ వార్షికోత్సవపు ఆధ్యాత్మిక ప్రసంగాలు, సకల పూజలను నిర్వహించారు..ముందుగా స్వామిజీచే ధ్యాన స్థూపంతో పాటు, జ్యోతిని ప్రజ్వాలింప చేసారు.. ఈ సందర్భంగా పాల్గొన్న స్వామిజీ ప్రసంగిస్తు నిత్యం దైవ నామస్మరణతోనే ఆ రోజును ప్రారంభించాలని, ఏ పని చేసినా దేవుడిని తలుచుకోవాలన్నారు. ముఖ్యంగా ఈనాటి తరానికి ముందుగా ఉండే పెద్దలైన వారు ఈ విషయంలో మార్గదర్శులుగా ఉండాలన్నారు. పిల్లలు అనుసరించేలా సత్య మార్గంను తమ చర్యల ద్వారా చూపించాలన్నారు. ముందు తరాల వారికి ఈ చర్యలు శుభసూచికంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు. దేవుడు ప్రతి మనిషిలో ఉంటాడని, కానీ మనిషి విధానం బట్టి దేవుడిని గుర్తించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు దైవ ద్యానంలో ఉండాలని, మతాలన్నీ సర్వ ధర్మాన్ని సూచిస్తాయని, ముఖ్యంగా హిందువులు పూజల ద్వారా భక్తిని చాటుకుంటే ముస్లీంలు నమాజ్ ద్వారా తమ భక్తిని చాటుకుంటారని, అలాగే క్రైస్తవులు తమ దేవున్ని ప్రార్థనల ద్వారా భక్తిని చాటుకుంటారని, అన్ని మతాల్లో పూజలు, ధ్యానం ఒక్కటేనని వివరణ ఇచ్చారు... ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాత్ములు స్వరూపానందగిరి స్వామి, గురుచరణానందగిరి మాతాజి, కోసిగి భక్త జనులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మనోబావాలు దెబ్బతిసే విదంగా అటవీశాఖ అధికారుల పనితీరు

**ఆత్మకూరు ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** భక్తుల మనోభావాలు దెబ్బతిసే విదంగా అటవీశాఖ అధికారుల పనితీరుపై శివస్వాములు పాదయాత్రికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విదంగా పాదయాత్రగా అద్యాత్మిక పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రతి భక్తుడు నుంచి రూ.10 అటవీశాఖకు చెల్లించాల్సిందే అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. దేశంలోనే శైవ క్షేత్రమైన శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక దేవి ఆశీస్సుల కోసం రాష్ట్రంలో పాదయాత్రగా నలుమూలాల నుంచి శివభక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్లనున్నారు. మహశివరాత్రి బ్రహోత్సవాలను గత 15 రోజుల నుంచి శ్రీశైలం దేవస్థానం అధికారులు నిర్వహించనున్నారు. గతంలో ఎంతో మంది అటవీశాఖ ఉన్నతాధికారులు నల్లమల అటవీ ప్రాంతంలో పనిచేసి వెళ్లారే తప్పా పాదయాత్రికుల నుంచి ఎలాంటి రూసుములు వసూలు చేయలేదు. కొత్తగా నల్లమలలో వెలసిన సప్తశివాలయాలను దర్శనం చేసుకునేందుకు వెళ్లే భక్తాదుల నుంచి టోకన్లు ఏర్పాటు చేసి అటవీశాఖ అధికారులు భక్తుల నుంచి నిలువు దోపిడికి పాల్పడుతున్నట్లు సమాచారం. కొందరు ఎలాంటి డబ్బులు లేకుండా పాదయాత్రగా వెళ్తున్న భక్తుల మనోబావాలను దెబ్బతిసే అటవీశాఖ అదికారుల తీరుపై మరి కొందరు భక్తాదులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజ్ పరిధిలో భక్తులు పాదయాత్రగా అధిక సంఖ్యలో తరలి వెళ్తారు. ప్రస్తుతం అటవీశాఖ అధికారులు వసూలు చేస్తున్న టోకన్లకు ఎవరు బాధ్యులుగా వ్యవహరిస్తున్నారనే విషయం తెలియాల్సి ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పాదయాత్రగా వెళ్లే భక్తులకు రూ.10 చెల్లించే విషయం తెలియదు. కనీసం అధికారులు ఈ విషయం బయటికి రానివ్వకుండా వసూలు డబ్బులు అటవీశాఖ ఖాతాలోక లేక ఉన్నతాధికారుల చేతివాటమా అనే విషయం తెలియాల్సి ఉంది.

# గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - జేసీ

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జిల్లాలో ఈనెల 25 వ తేదిన నిర్వహించే గ్రూప్ 2 సర్వీసెస్ పరీక్షలను ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల ఆడిటోరియంలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశంను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈనెల 25 వ తేదీన నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొట్ట మొదటి సారి గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఐఏఎస్ అధికారిని కోఆర్డినేటింగ్ అధికారిగా ప్రభుత్వం నియమించిందన్నారు. అందులో భాగంగా జాయింట్ కలెక్టర్ కోఆర్డినేటింగ్ అధికారి గా వ్యవహరించడం జరుగుతోందన్నారు.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, పారదర్శకతతో విజయవంతంగా పరీక్షలను నిర్వహించాలన్నారు. ఈ నెల 25 వ తేదీన ఉదయం 10:30 నుండి ఒంటి గంట వరకు ఓఎంఆర్ ఆధారంగా స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కర్నూలు నగరం, కోడుమూరు,మంత్రాలయం,ఎమ్మిగనూరు, ఆదోని లోని 126 సెంటర్లలో 36 వేల మంది గ్రూప్ 2 పరీక్షలు రాస్తున్నారన్నారు. విశాఖ పట్నం తర్వాత కర్నూలు జిల్లాలోనే అధికంగా ఈ పరీక్షలు రాస్తున్నారన్నారు. ఓఎంఆర్ సీట్ల ను, రూట్ ఆఫీసర్స్ ఉదయం 5 గంటలకు ట్రెజరీ నుండి తీసుకొని కోడ్ నంబర్ల ప్రకారం ఏ సెంటర్‌కు సంబంధించిన ఓఎంఆర్ షీట్ లను,ప్రశ్న పత్రాల ను ఆ సెంటర్లకు పోలీస్ సెక్యూరిటీతో తీసుకొని వెళ్లి పరీక్ష కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ లకు అందచేయాలన్నారు.. అలాగే 126 మంది మండల స్థాయి అధికారులను లైజనింగ్ ఆఫీసర్స్‌గా నియమించడం జరిగిందన్నారు. లైజనింగ్ ఆఫీసర్స్ పరీక్ష కేంద్రాల్లో పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 10 గంటల 15 నిమిషాలకు పరీక్ష కేంద్రంలో ఉండాలన్నారు. స్మార్ట్ వాచెస్, మొబైల్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్లోకి అనుమతించడం జరగదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అడిషనల్ ఎస్పీ నాగరాజు మాట్లాడుతూ కేంద్రాల వద్ద 378 మంది, రూట్‌లలో 68 మంది పోలీసులతో బందో బస్త్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె మధుసూదన్ రావు, ఏపీపీఎస్సి సెక్షన్ ఆఫీసర్ డిల్లేశ్వరరావు,రూట్ ఆఫీసర్స్, లైజనింగ్ ఆఫీసర్, చీఫ్ సూపరింటెండ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కమలము చుట్టు సైకిల్, ఫ్యాన్‌లుప్రదక్షణలు?

**(మొదటి పేజీ తరువాయి ) :** పొత్తులో కానిపోటీ చేసైనా సీట్లు సాదించాలి. సీట్లే వారి ప్రదాన లక్ష్యం.ఇప్పటి వరకు రాష్ట్రంలో జరుపుతున్న సర్వేల్లో ఇండియాటుడేలో అదికముగా తెలుగుదేశం,జనసేన పొత్తులో అదిక సీట్లు సాదిస్తుందని సర్వేలో తేలింది.అందుకే అ రెండు పార్టిలతో కలిసి వెళ్లి ఎక్కువ యంపి స్థానాలు తమ జేబులో పెట్టుకోవాలని వారి బావన .అందుకు అనుగుణంగనే చంద్రబాబుతో అమిషా,నడ్డాలు పలు దఫాలుగా చర్చలు సాగిస్తున్నారు. అలాగే వైసిపిని దూరము చేసుకోలేదు.జగన్‌తో ఇంతకు ముందులాగే రహస్యంగా పావులుకదపుతున్నారు.అలాగే తెలుగు దేశం జనసేనతో కలువకుండా ఎక్కువ స్థానాలు సాదించాలని బిజేపి అలోచన కూడా చేసినట్లు సమాచారము.ఇప్పుడు ఎలాగు జగన్ అభ్యర్థులను మారుస్తున్నారు. ఇదే అవకాశముగా కొన్ని ప్రత్యేకంగా స్థానాలు బిజేపికి వదిలి వేసి అక్కడ నామమాత్రముగా వైసిపి పోటీ చేస్తే అలా బిజేపి ఎక్కువ సీట్లు సాదించవచ్చు అనే దీమాలో ఉన్నట్లు తెలుస్తోంది.దీనికితోడు రాబోవు కాలంలో ఎవరి మీద అదార పడకుండా సొంతముగా పోటీ చేయవచ్చుఅనే దీమాలో బిజేపి ఉంది.వారి ఊహలు సరే ఎపిలో బిజేపికి ఓటు బ్యాంకే లేదు అలాంటిప్పుడు ఎలా గెలుస్తారుఅనే విషయాలపై తర్జన భర్జన పడుతున్నారు.అలాగే ముక్కోణపు పోటీ జరిగితే బిజేపికి లాభము అనే రీతిలో అలోచనలు చేస్తునట్లు సమాచారము.యంపి ఎన్నికల్లో తెలంగాణా మాదిరగనే ఎపిలో కూడా బిజేపికి పట్టము కడతారని అనుకుంటున్నారు కాని అదిప్రాక్టికల్‌గా కనుచూపు మేరలో కనిపించడము లేదనేది వాస్తవము,చూద్దాం కేంద్రము బిజేపి పెద్దలు ఎలా ముందుకు వెళ్లుతారో కాలమే నిర్ణయించాలి?

## ఉర్దూ పాఠశాలను ఏర్పాటు చేయాలి



**హొళగుంద,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో ఉర్దూ చదివే పిల్లలకు జడ్‌పిహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎంపిపి తనయుడు ఈసా,హమీద్,సుభాన్,ఇర్ఫాన్,భాష,అబ్దుల్ రెహమాన్,హనీజ్,చికెన్ మహబూబ్ భాషా,ఉమర్‌లు అన్నారు. శుక్రవారం ఆర్‌యుటిఎ అసోసియేషన్ రాయలసీమ ఉర్దూటీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాకిబ్,సెక్రటరీ నిసార్ అహ్మద్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది సిబిఎస్ అనుసంధానం అయ్యిందని కానీ ఇక్కడ నాలుగు మీడియంలలో ఒకటి ఉర్దూ మీడియం ఉందని ఇందులో మా పిల్లలు 1వ తరగతి నుండి ఉర్దూ మీడియంలో కొనసాగుతూ 6-10తరగతి వరకు చదువుతున్నారన్నారు. కానీ ఉన్నట్టుండి అది ఇంగ్లీష్ మీడియంలో మార్చడంతో మా పిల్లలకు ఉర్దూ భోదనకు దూరం చేయడం జరిగిందన్నారు. మా పిల్లల భవిష్యత్తు అంధకారం కాకుండ ఉండాలంటే ఉర్దూ,కన్నడ మీడియంలు కొనసాగించాలన్నారు. జడ్‌పిహెచ్ఎస్‌లో అన్ని మాధ్యమములు క్లోజ్ చేసి కేవలం ఇంగ్లీష్ మాధ్యమంలోనే భోదన ఉంటుందని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారని కావున ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో అత్యధికంగా ముస్లిం మైనార్టీలు ఉన్న మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉర్దూ పిల్లలకు ప్రత్యేకంగా జడ్‌పిహెచ్ఎస్ ఉర్దూ పాఠశల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్,ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

## శ్రీదేవమ్మ ఆలయంలో కలశ ప్రతిష్ట

**మద్దికెర,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని హరిజనవాడ నందు శ్రీదేవమ్మ ఆలయంలో కలశ ప్రతిష్ట స్థాపన శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. మొదటగా కలశాన్ని గ్రామంలో భాజాభజంత్రీలతో పురవీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం దేవాలయంలో కలశ ప్రతిష్టాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించ డానికి అనేకమంది భక్తాదులు హాజరయ్యారు. వీరందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి,సర్పంచ్ బండారు సుహాసిని,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,రంగన్న తదితరులున్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను పట్టుకున్నట్లు పెద్దతుంబళం ఎస్ఐ పీరయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు డిఎస్పీ శివనారాయణ స్వామి పర్యవేక్షణలో తాలుక సిఐ నిరంజన్‌రెడ్డి సూచనల మేరకు శుక్రవారం పెద్ద తుంబళం ఎస్ఐ పీరయ్య తన సిబ్బందితో జి హోసళ్లి గ్రామం వద్ద అక్రమంగా కర్ణాటక టెట్రా ప్యాకెట్లు తరలిస్తున్న వారిని పట్టుకున్నారు. కర్ణాటక టెట్రా ప్యాకెట్లు మోటార్ సైకిల్‌పై తీసుకెళ్తున్న ములుగుందం గ్రామానికి చెందిన గుగ్గుల కురువ ఆదికేశవరెడ్డి,కురువ హనుమంతులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 480టెట్రా ప్యాకెట్లు (5బాక్సులు)ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పగిడ్యాలలో ముగిసిన సీనియర్ ఖో-ఖో క్రీడాకారుల శిక్షణాభిరము



**పగిడ్యాల, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో సీనియర్ ఖో-ఖో క్రీడాకారులకు ఈనెల 16వతేదీ నుండి 23వరకు నిర్వహించిన శిక్షణా శిభిరము శుక్రవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి జెడీ ్పటీసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న, జిల్లా ఖో-ఖో అసోషియేషన్ కార్యదర్శి ప్రభాకర్ హాజరయ్యారు.15మంది క్రీడాకారులకు ఉచితంగా జెడ్పీటీసి పుల్యాల దివ్య చేతులమీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్బంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ క్రీడాకారులు సమన్వయంతో సమయస్పూర్తితో ఆటలో నైపుణ్యచూపుతూ మంచి ప్రతిభకనబరిచి ఉమ్మడి కర్నూలు జిల్లాకు మంచి పేరునుతీసుకుని రావడంతోపాటు స్థానం సాధించాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య ఆకాంక్షించారు.సర్పంచ్ పెరుమాల శేషన్న మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్‌గా పుల్యాల నాగిరెడ్డి బాధ్యతలు చేపట్టిననాటి నుండి మచి విజయాలు సాధించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా శ్రీ తోకల పీతాంబరెడ్డి, కోచ్ శివ, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కౌలుట్ల చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



**దేవనకొండ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు నందు వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ లక్ష్మీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథాంగ హోమం,రతాంగ బలి కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి తెలిపారు. పండితుల వేద మంత్రాల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. నేడు జరుగు రథోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకోవాలని అలాగే రాత్రి శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి నాటకం,పంచమాంకములు నాటకం రెండు ఉన్నాయని అందరు చూడాలని ఆయన తెలిపారు. సాయంత్రం 3గంటల తర్వాత రథోత్సవం ఉంటుందన్నారు. ఈ పూజల్లో కమిటీ మెంబర్లు చింతమాను మహాలింగడు, లక్ష్మి,పండితులు విద్యాధర స్వామి,పులికొండ,ఆలయ ఉద్యోగులు,భక్తులు పాల్గొన్నారు.

## నేటి బాలభటులే రేపటి భారత భవిష్యత్తును రక్షించే సైనికులు..

**- ఏపి మోడల్ పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ కవాత్తు..**

**కోసిగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఈనాటి బాలభటులుగా రాణించిన వారే రేపటి భారత భవిష్యత్తును పరిరక్షించే సైనికులుగా తయారు అవుతారని ఎపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి అన్నారు..శుక్రవారం కోసిగిలోని ఏపి మోడల్‌స్కూల్ నందు భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థులు కవాత్తును చేపట్టారు..ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సైనికుల కవాత్తు అలరించింది.. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్కౌట్ ద్వారా దేశ భక్తి పెంపొంది భారతదేశ పరిరక్షణను కాపాడే యుద్ధ సైనికులుగా తయారు అవుతారని ప్రిన్సిపల్ సమీరారెడ్డి సూచించారు..ముఖ్యంగా ఈ స్కౌట్ అండ్ గైడ్స్ అనేది 1907లో దక్షిణాఫ్రికాలో ప్రారంభమై నేడు ప్రపంచ దేశాల నలువైపుల విస్తరించిందన్నారు.. బాలభటులు చిన్న తనం నుండే సేవా గుణం



సహాయ సహకారాఉ, నేర్చుకుని దేశాన్ని పరిరక్షించే మంచి సైనికులు కావాలని కోరారు.. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభను ఏర్పాటు చేసారు.. అలాగే సరస్వతి పూజ చేసి విద్యార్థులకు హాల్‌టికెట్లను అందించారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

**-ఎన్నికలు సమీపిస్తున్న వేళ విస్తృతస్థాయిలో పోలీస్ అధికారుల దాడులు**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో విస్తృతంగా ఎన్నికల అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది రహదారుల్లో తనిఖీలు చేపట్టారు. బార్డర్ చెక్‌పోస్టుల్లో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేవిధంగా భద్రత చర్యలు చేపట్టారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వాటిపై అడ్డుకట్ట వేసేందుకు వాహనాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులపై ముఖ్యమైన కూడల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. అదేవిధంగా విజుబుల్ పోలీసింగ్ నిర్వహించారు. చెక్‌పోస్టులందు అప్రమత్తం చేశారు. ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా ప్రత్యేక నిఘా పెంచారు. అక్రమ మద్యం నియంత్రించడానికి అనువణువునా తనిఖీలు చేశారు. జిల్లా సరిహద్దుల్లో నిరంతరం నిఘా పెట్టారు. కర్నాటక, తెలంగాణ, పొరుగు జిల్లాల నుండి నంద్యాల్లోకి ప్రవేశించే ప్రతివాహనాన్ని తనీఖీలు చేశారు. ఈనేపధ్యంలో పోలీస్ అధికారులు గ్రామాల బాట పట్టారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 20 మందిని ముందస్తు చర్యలుగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ కేసులు నమోదు చేశారు. నంద్యాల జిల్లాలో ఏవరైన అక్రమ మద్యం, గంజాయి, నగదు, నాటసారా తయారీ,రవాణా విక్రయాలు చేస్తే బారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## బిజేపితోనే అబివృద్ధి సాధ్యము ఒక్కసారి అవకాశము ఇవ్వండి



**నంద్యాల,పిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రం అబివృద్ధి పథములో ముందుకు సాగాలంటే బిజేపికి ఒక్క చాన్సు ఇచ్చిచూడాలని నంద్యాల బిజేపి పార్టి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మదు కోరారు. అదిష్టానము అదేశాల మేరకు బిజేపి పార్టి రాష్ట్రంలో ప్రచారములో దూకుడు పెంచింది. అలాగే రాష్ట్ర అద్యక్షురాలు పురందేశ్వరి అదేశాల మేరకు ప్రజా పోరు యాత్ర పట్టణ గ్రామీణ ప్రాంతాలో విస్తృతముగా చేపట్టింది.అందులో బాగంగ నంద్యాల బిజేపి అభ్యర్థి అబిరుచి మదు తన దూకుడును పూర్తిగా పెంచారు. ప్రజాపోరు యా త్రతో పాటు పట్టణంలో ప్రచార జోరు పెంచారు.శు క్రవారము ఉదయం పట్టణంలోని బైరుమల్ వీదిలో ప్రచారము చేపట్టారు. సాయంత్రము ప్రజాపోరులో బాగంగా పాండురంగాపురము, గుంతనాలు,మిట్నాల,పుసులూరు,తదితర గ్రామాణ ప్రాంతాల్లో యాత్ర చేపట్టి అక్కడ బిజేపి చేస్తున ంన అబివృద్ధి కార్యక్రమాలనువివరించారు.ముఖ్యంగ అర్యవైశ్యులు అదికము ఉండే అవీదిలో మదు అపూర్వ స్వాగతము పలికారు.ఈసందర భ్రముగా మదు మాట్లాడుతూ రాష్ట్రంలో అబివృద్ధి జరుగాలంటే కేంద్రము సహాయం చేయాలి.ఎలాగో ముచ్చటగా మూడవ సారి కూడా బిజేపి బారీ మెజార్టి 400సీట్లతో అదికారము చేపట్ట బోతున్నదని చెప్పారు. కేంద్రములోయ మాదిరిగ రాష్ట్రంలో బిజేపికి పట్టము కట్టిందే అబివృద్ధి పుంతలు తొక్కుతుందని చెప్పారు.కావున నంద్యాల ఒక్క సారి బిజేపిని అశీర్వదిస్తే కేంద్రము నిదులు తెప్పించి అబివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు.

## జగనన్న పాలనలో గ్రామాల అభివృద్ధి :- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాతన గ్రామ పంచాయతీలో రూ.1కోటి60లక్షలతో జరిగిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు స్థానిక వైసిపి నాయకులు రాష్ట్ర జానద నృత్య సృజనాత్మక డైరెక్టర్ విజయలక్ష్మి,మోహన్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి,సర్పంచ్ రాచప్ప,ఉప సర్పంచ్ అన్వర్ భాష,కోఆప్షన్ మెంబర్ చాంద్ భాషాలు ఎమ్మెల్యేకు గజమాల వేసి బాణసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ రాతనలో రూ.23.94లక్షలతో రైతుభరోసా,రూ. 20.84లోలతో హెల్త్ సెంటర్ గడప గడప ప్రభుత్వ నిధులతో,ఎంపి ఫండ్స్,ఏపి ఎన్ఆర్ఈజిఎస్ నిధుల కింద రూ.75లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు రాతన,కొత్తూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు ఎంపి ఫండ్స్ రూ.40లక్షలతో నూతనంగా వేసిన సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాయంటే అది సిఎం జగనన్న చొరవతోనేనని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంజీవరెడ్డి,మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్,మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి,ఎర్రనాగప్ప,వైసిపి సీనియర్ నాయకుడు తుగ్గలి శ్రీనివాసరెడ్డి,శేఖర్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,రామకొండ సుధాకర్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,గుంత రఘు,సోమశేఖర్‌రెడ్డి,రామ చంద్రారెడ్డి,రాతన సురేష్,కోదండతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**కొత్తపల్లి,పిబ్రవరి23,ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక కేంద్రమైన కొలనుభారతి క్షేత్రంలో కాకనూరు శారదా పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం భీష్మఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి.ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి జలాభిషేకం,పంచామృతఅభిషేకం,కుంకుమార్చన,పుష్పార్చన,శ్రీ లక్ష్మి గణపతి హోమము,శ్రీచండీ హోమము,శ్రీ మహా సరస్వతి హోమము తదితర పూజ కార్యమ్రాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి కాయ,కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార ్యక్రమం నిర్వహించారు.

## తనికీల పేరుతో సామాన్యులను ఇబ్బందులు పెట్టవద్దు-ముఖేష్‌కుమారు మీనా



**నంద్యాల,పిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల నేపద్యములో తనికీల పేరుతో సామాన్యులను ఇబ్బంది పట్టెవద్దని రాష్ట్ర ఎన్నికల ప్రదాని అదికారి ముఖేష్‌కుమారుమీనా చెప్పారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేంత వరకు10లక్షలు అంతకంటే ఎక్కువ నగదు పట్టుబడితే దాన్ని జప్తు చేసి అదాయ పన్ను శాఖకు సమాచారము ఇవ్వాలని అదికారులకు సూచించారు. వివిద శాఖల మద్య పరస్పర సమాచార మార్పిడి సమన్వయం కోసం ప్రత్యేకమైన యాప్‌త్వరలోతీసుకువస్తామని అయన స్పష్టము చేశారు.

## వీధి నాటకం ద్వారా హెచ్ఐవిఎయిడ్స్‌పై అవగాహన



**పత్తికొండ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కనకదిన్నె గ్రామంలో సర్పంచ్ కె అంజినయ్య ఆద్వర్యంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి . పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజినయ్య,చైల్డ్‌వుడ్ ఇండియా ప్రతినిధులు జోనల్ సూపర్‌వైజర్ హెచ్ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు వారు మంజుల కళాజాత బృందాలతో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించామన్నారు. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండ ఎలా సమాజంలో కలిసి జీవించాలి,సుఖవ్యాధుల మరియు చికిత్స,కండోమ్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు,లింక్‌వర్కర్ఎంశివరాముడు,ఆశా,అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం..

**:- ఆలూరు వైకాపా సమన్వయకర్త విరుపాక్షి**



**ఆస్పరి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :**

రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆలూరు వైకాపా సమన్వయకర్త విరుపాక్షి బుసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హాలిగేర, నగరూరు,అట్టేకల్లు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. నగరూరు గ్రామంలో హజరత్ బడేసాబ్,హజరత్ బాబుసాబ్ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా స్థాయి క్రికెట్,కబడ్డీ పోటీలను ప్రారంభించారు. హాలిగేర గ్రామంలో వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణానికి అలాగే నగరూరులో శ్రీకృష్ణుని దేవాలయానికి ఆర్థిక సహాయాన్ని అందచేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన వీధుల గూండా వెళ్లి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా కుల,మత,పార్టీ బేధం లేకుండ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ సిఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేసిఎస్ కన్వీనర్ సురేందర్‌రెడ్డి, ఆస్పరి,చిప్పగిరి వైకాపా మండల కన్వీనర్లు పెద్దయ్య,మారయ్య, జడ్‌పిటిసి దొరబాబు,సర్పంచ్‌లు సావిత్రమ్మ,లింగమ్మ,ఎంపిటిసి శంకరప్ప,సీనియర్ పాత్రికేయుడు వెంకన్న,హాలిగేర వెంకటరెడ్డి,చంద్రశేఖంరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి, విజయ్ గోపాల్‌రెడ్డి,మాజీచైర్మన్ కేశవరెడ్డి,దత్తాత్రేయరెడ్డి, సీనియర్ మాజీ సర్పంచ్ యువరాజు,మాజీ ఎంపిటిసి మురళీమోహన్,సచివాలయ కన్వీనర్ నాయుడు,గుడిసె మహానంది,పాండు,కట్టెల లక్ష్మినారాయణ, మసాల ప్రకాష్, నగరూరు ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు,మల్లయ్య, పరమేష్,రాజన్న, అంజినయ్య,నాగేంద్ర,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## విలేకరి వీరశేఖర్‌ను పరామర్శించిన తుగ్గలి నాగేంద్ర



**మద్దికెర,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఆంధ్రజ్యోతి విలేకరి వీరశేఖర్‌పై దాడి జరిగిన సంఘటన తెలుసుకుని శుక్రవారం రాష్ట్ర శాలివాహన తుగ్గలి నాగేంద్ర శుక్రవారం వీరశేఖర్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారాన్ని సేకరించడానికి వెళ్లిన విలేకరిపై వైసిపి మూకలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతియుత వాతావరణంలో ఉన్నటువంటి ఈ మండలాన్ని కక్షలకు ప్రేరేపించేవిధంగా దాడులు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండి సేవలు అందించడంలో మొదటి పాత్ర విలేకరిదేనన్నారు. ప్రజల కోసం పోరాడే నాలుగో సింహమే విలేకరి అని అలాంటి వారిపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. త్వరలో చంద్రబాబునాయుడు సిఎం అవ్వడం,కెఈ శ్యాంబాబు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం తథ్యమని అన్నారు. అన్ని వర్గాల వారికి రక్షణ కల్పించడమే మా పార్టీ యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రాజన్నయాదవ్, కమ్మచంద్రన్న,తెలుగు యువత తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్,రంగయ్య, గడ్డం రామాంజనేయులు,వీరోబా,లక్ష్మీనారాయణ,టైలర్ మాస్టర్ తదితరులున్నారు.

## రైతులపై కాల్పులను నిరసిస్తూ సిపియం మోడీ ధిష్టిబొమ్మ ధగ్ధం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని కోరడం నేరమైనట్లుగా హార్యానా ప్రభుత్వం రైతులపై పోలీసులతో కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిఐటియు,వ్యాకస ఆధ్వర్యంలో పటేల్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి దేశ ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను ధగ్ధం చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రైతులను దేశానికి శత్రువులుగా చూస్తు వారిని అడ్డుకోవడనికి అడుగుఅడుగునా అటంకాలు, బారికేడ్లు, ఇనుప కంచెలు పెట్టి కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నారని, రైతులు ఏమాత్రం తగ్గకుండా చావో రేవో తెలుసు కుంటామని కనీస మద్దతు ధర చట్టం తెచ్చే వరకు పోరాటం చేస్తామని చెప్పడంతో బిజెపి ప్రభుత్వం వారిని అణిచి వేసేందుకు కుట్రలు చేస్తున్నదని వారు విమర్శించారు. ఇప్పటికైన కేంద్రం రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి.గోపాలకృష్ణ, నాగన్న, ఎం.కర్ణ, శ్రీనువాసులు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

**:- సపోర్ట్ ఫర్ సొసైటీ అధ్యక్షులు బెంగళూరు కిషోర్**



**ఆలూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే తమ లక్ష్యమని సర్పంచ్ అరుణదేవి,సపోర్టు ఫర్ సొసైటీ అధ్యక్షులు బెంగళూరు కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ సపోర్టు ఫర్ సొసైటీ ఆద్వర్యంలో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మర్చి 3వ తేదీన ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు పేద,బడుగు,బలహీన వర్గాల వారు కంటి చూపు సమస్యలున్న ప్రతి ఒక్కరికి ఉచిత కంటి పరీక్షలతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కావున కంటి సమస్యతో భాదపడుతున్న ప్రతిఒక్కరు ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని చీకటి జీవితాల్లో వెలుగులు నింపుకుని సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ఆలూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం



**వెలుగోడు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** పట్టణంలోని బావి దర్గా కాలనీలో గత 15సంవత్సరాలుగా నెలకొన్న మంచినీటి సమస్య శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో పరిష్కారం అయిందని కాలనీవాసులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నీటి కోసం ఎన్నో అవస్థలు పడ్డామని, గత ప్రభుత్వంలోని రాజకీయనాయకులకు ఎన్నో సార్లు విన్న వించి ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇటీవలే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఎమ్మెల్యేకు నీటి సమస్య తెలుపగానే ఆయన వెంటనే యం.పి.పి నిధులతో పైపులైన్ వేయించి సమస్యను తీర్చారని వారు తెలిపారు, ఎమ్మెల్యే ఆదేశాలను వెంటనే అమలు చేసిన యం.పి.పి.లాలం రమేష్‌ను, సర్పంచ్ జైపాల్‌ను కాలనీవాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డులలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సుంకేసుల రిజర్వాయర్ నుంచి సమ్మర్ స్టోరేజ్ వరకు చేపట్టిన మంచినీటి పైపులైన్ల పనులు త్వరిగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్‌తేజను కోరారు. రూ.66 కోట్లతో మంచినీటి పైపులైన్ల పనులు గత ఏడాది పూర్తికావాల్సి ఉంది. పైపులైన్ల వ్యయం పెరుగుతుంది తప్ప పనులు పూర్తికావడం లేదు. కార్పొరేషన్ పరిధిలోని అనేక వార్డుల్లో తాగునీటి పైపులు, మురికికాల్వల్లోనే నేటికి ఉన్నాయి. ఆ పైపులు లీక్ అవడంతో ఆ నీటిని తాగిన ప్రజలు ఆ స్వస్థతకు గురయి వాంతులు వీరేచనాల భారీన పడుతున్నారు. తగు చర్యలు తీసుకోవాలని కమిషనరుకు వినతిపత్రం ఇచ్చారు.ఈకార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాలతి, ఓబిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మురళినాయుడు, అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, శ్రీను తదిరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకులు...ప్రభుత్వ సైనికులు... మన వాలంటీర్లు

**- స్వచ్ఛందంగా వాలంటీర్ల స్వచ్ఛమైన సేవ...**

**- వచ్చేది మన ప్రభుత్వమే...**

**- రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల సేవలు అనిర్వచనీయం...**



**డోన్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** ప్రజాసేవకులు ప్రభుత్వ సైనికులు మన వాలంటీర్లు అని రాష్ట్ర ఆర్థికశాఖమ ంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గ గ్రామ వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కార ప్రధాన కార్యక్రమానికై శుక్రవారం రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలబొకెలు అందించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మ ంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా వాలంటీర్లు స్వచ్ఛమైన సేవ అందిస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో వచ్చేది మన ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ల సేవలు అనిర్వచనీయమని, వాలంటీర్ల వ్యవస్థలో సగం మంది మహిళలే ఉన్నారన్నారు. 2,60,000 మంది వాలంటీర్లలో 48 శాతం ఎస్సీలు 27 శాతం, ఓసీలు 18 శాతం, ఎస్టీలు 7 శాతం ఉన్నారని వాలంటీర్ల విశిష్ట సేవలకు సమాజం సెల్యూట్ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ వ్యవస్థ తొలగిస్తామని ప్రకటనలు చేస్తుందని వారికి ఎందుకు అంత ద్వేషం, కసి ఉన్నాయన్నారు. తెదేపా జన్మభూమి కమిటీల లాగా లంచాలు తీసుకున్నారా, చేసే ప్రతి పనికి చేయి చాచారా, కుల మత, ప్రాంత, పార్టీలకతీతంగా సేవచేసిన వారిపై కక్ష ఎందుకన్నారు. డోన్‌లో నది లేదు. కాని ఇసుక మాఫియా అని విపక్షాల వింత విమర్శలు చెప్పింది చేసేవాడు జగన్ చెప్పిందేది చేయనిది చంద్రబాబు వరుస ప్రారంభోత్సవాల మీద వణుకు పుట్టి పిచ్చి కామెంట్లు, చెత్తమాటలు అన్నారు. గెలుస్తామో లేదోనని పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేస్తున్నామంటా ముందు నీ సీటుకి ఎసరు పెట్టారు అది చూసుకో అని పరోక్షంగా మంత్రి అన్నారు. అబ్బిరెడ్డిపల్లి చెరువులో నీరొచ్చినా నీరు నింపడం పూర్తి కాలేదంటున్నారన్నారు. పూర్తైన రోడ్డు మీద నడుస్తూ పూర్తి కాలేదనడం హాస్యాస్పదమన్నారు. మార్చి7న 100 పడకల ఆసుపత్రిలో వైద్యసేవలు కొనసాగుతాయన్నారు. భవనం పూర్తయి ప్రారంభిస్తే పూర్తి కాలేదని పుకార్లు, డోన్‌లో కేంద్రీయ విద్యాలయం మీ చిన్నారులకు వరమన్నారు. ఉనికి కోసం కునికిపాట్లతో టిడీపి పాట్లు పడుతుందన్నారు. అర్థం లేని కామెంట్లు చేస్తున్నారన్నారు.

**--డోన్ నియోజకవర్గ వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కార ప్రధానంః** డోన్ పట్టణంలోని సాయిఫంక్షన్ హాల్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలకు సేవలు అందించడంలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి గౌరవించడం అసలైన పురస్కారమన్నారు. మహాత్మాగాంధీ కలలు కలన్న గ్రామస్వరాజ్యం సిఎం సృష్టించిన వాలంటీర్ల వ్యవస్థ ద్వార నెరవేరిందనే ఉద్దేశంతోనే వలంటీర్లకు వందనం కార్యక్రమం ఇవాళ నిర్వహించామన్నారు. అందుకోసమే పాతబస్టాండ్ సెంటర్‌లో మాహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలు చేరాలన్నది మహాత్ముని స్వప్నం అన్నారు. ఆ స్వప్నాన్ని జగనన్న నిజం చేశాడన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా సేవలందించే విధానమే వాలంటీర్ వ్యవస్థ అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఏదైనా సాధ్యమన్నారు. వాలంటీర్లు ఏం భయపడొద్దూ బాధపడొద్దూ వచ్చేది మనమే అన్నారు. ఫ్యాను ఇంట్లో ఉండాలి, సైకిల్ ఇంటి బయట ఉండాలి, టీ గ్లాసు సింకులో ఉండాలన్నారు. డోన్ వాలంటీర్ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పురస్కారం మాకు మరింత ప్రోత్సాహకరమన్నారు. మా వార్డులో ఒకరికి రేషన్‌కార్డు చేతిలో పెడితే చేతులెత్తి మొక్కారు. వృద్దులకు ఫించన్ కష్టాలు జగనన్న సిఎం అయ్యాక తొలగిపోయాయన్నారు. డోన్‌లో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అదేవిధంగా డోన్‌లోని మరో వాలంటీర్ మనోజ్ మాట్లాడుతూ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి లాంటి నాయకుడు రాజకీయాల్లో అరుదన్నారు. ప్రతిపక్ష తెదేపా నాయకులు సైతం చేతులెత్తి నమస్కరించేలా బుగ్గన వ్యక్తిత్వమన్నారు. ప్యాపిలి, డోన్ మండలాల వెనుకబాటు చూసి ఎంతో బాధపడేవాడిని ఈ ప్రభుత్వంలో డోన్ అభివృద్ది మాటల్లో చెప్పలేనిదన్నారు. వాలంటీర్లకు ఈ పురస్కారాలతో పాటు ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్యాపిలి మండల వాలంటీర్ రహంతుల్లా మాట్లాడుతూ ప్యాపిలి మండల అభివృద్ధి తెలంగాణ వరకు పాకిందన్నారు. వార్డు ప్రజలంతా తమను కుటుంబసభ్యులుగా చూసుకుంటున్నారన్నారు. విశిష్ట సేవలు అందించిన డోన్, బేతె ంచర్ల, ప్యాపిలి మండలాల వాలంటీర్లకు మంత్రి బుగ్గన చేతుల మీదుగా పురస్కారాల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి,
బేతెంచర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, డోన్ మునిసిపల్ ఛైర్మెన్ సప్తశైలరాజేష్, బేతెంచర్ల మునిసిపల్ ఛైర్మెన్ చలంరెడ్డి, మద్దిలేటిస్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ రామచంద్రుడు, డోన్ మునిసిపల్ వైస్ ఛైర్మెన్లు జాకీర్‌హుస్సేన్, వెంకట హరికిషన్, డోన్ వైకాపా నాయకులు మల్లెంపల్లి రామచంద్రుడు, ప్యాపిలి జెడ్పీటిసి శ్రీరాములురెడ్డి, డోన్ మునిసిల్ కౌన్సిలర్లు దినేష్, ఉమామహేశ్వరి, డోన్ మునిసిపల్ కమీషనర్ జయరాం, డోన్ నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే పెన్షన్ రాదు

**-ఐదురోజుల్లో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి -జిల్లా ట్రెజరీ అధికారిని**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** జిల్లాలోని 8 సబ్ ట్రెజరీ పరిధిలో వున్న పెన్షన్ దారులు ఈనెల 29లోపు లైఫ్ సర్టిఫికెట్ అయిన జీవన ప్రమాణ పత్రాలను అయా సబ్ ట్రెజరీ పరిధిలో బయోమెట్రిక్ ఐరిష్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారిణి లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పెన్షన్ దారులు కూడ తమ జీవన ప్రమాణ పత్రాలను నమోదుచేసుకుంటేనే తప్ప పెన్షన్ రాదని ఆమె పేర్కొన్నారు. అయా సబ్ ట్రెజరీ పరిధిలో పెన్షన్ దారులకు ప్రతే ్యక సెంటర్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐరిష్ ద్వారా గానీ, బయోమెట్రిక్ ద్వారా కానీ వారు జీవన ప్రమాణ పత్రాలు ఇవ్వాలని పేరొ ్కన్నారు. దేశం అవుతల ఉన్నవారు సైతం తమ ప్రమాణ పత్రాలను అన్‌లైన్ ద్వారా ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె, నందికోట్కూరు, శ్రీశైలం సబ్ ట్రెజరీల పరిధిలో 10,591 మంది పెన్షన్‌దారులున్నారని వీరిలో ఇంకా 2031 మంది లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వలేదని అత్యధికంగా ఆళ్లగడ్డ సబ్ ట్రెజరీ పరిధిలో 495 మంది, నంద్యాల సబ్ ట్రెజరీలో 608 మంది, ఆత్మకూరు సబ్ ట్రెజరీలో 202, డోన్ 142, కోవెలకుంట్ల 149, బనగానపల్లె 104, నందికోట్కూరు 184, శ్రీశైలం 146 మంది పెన్షన్ దారులు తమ లైఫ్ సర్టిఫికెట్‌లు ఇవ్వలేదని ఈనెలాఖరు వరుకు గడువు ఉందని అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## వలస కూలీ మృతి..



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సొంత గ్రామంలో ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై చేసిన అప్పులు తీర్చుకోలేక సొంత గ్రామం వదిలి గుంటూరుకు వలస వెళ్లిన బసలదొడ్డి గ్రామానికి చెందిన బంగారి(36)అనే వలస కూలీ పాము కాటుకు గురై మృత్యువాత పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బంగారి గత కొంతకాలంగా గుంటూరుకు వలస వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని గత వారం రోజుల క్రితం గుంటూరు దగ్గర మిరప కోతకు వెళ్లిన చోట పాము కాటుకు గురికావడంతో అక్కడే చేయించారని కొద్దిగా తగ్గిందని భావించి మళ్లీ రెండ్రోజుల తర్వాత కరిచిన చోట రక్తం రావడంతో అక్కడి నుండి బసలదొడ్డికి తీసుకొచ్చారని బసలదొడ్డిలో నాటువైద్యుడిని సంప్రదించి అక్కడి నుండి ఆదోనికి తీసుకురాగా మెరుగైన వైద్యం కోసం ఆదోని నుండి కర్నూలుకు తీసుకెళ్లారు. కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం తెల్లవారుజామున బంగారి మృతిచెందాడని తెలిపారు. పేద కుటుంబమైన బంగారికి భార ్య, ముగ్గురు పిల్లలున్నారని వారిని పోషించుకునేందుకు దూర ప్రాంతాలకు వలస పోవాల్సి వచ్చిందని బంగారికి దాదాపు రూ.5లక్షల వరకు అప్పు ఉందని అప్పులు తీర్చుకునేందుకు వలస వెళితే ఇలా పాము కాటుకు గురై మృత్యువాత పడడంపై కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన బంగారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు, గ్రామపెద్దలు కోరారు.

## మీకు అండగా ఉంటా ఆశీర్వధించండి -సమన్వయకర్త



**నందికొట్కూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంలో వై.సి.పి. ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చానని మీరు ఆశీర్వధించండి మీకు అండగా ఉంటానని వై.సి.పి.సమన్వయకర్త డా.సుధీర్‌దారా తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని 27వ వార్డులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డితో కలిసి పర్యటించి తనను పరిచయం చేసుకుంటు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందరి సహాకారం నియోజకవర్గం అభివృద్దికి కృషి చేస్తానని తెలిపారు. ఇంత వరకు వైద్యునిగా సేవలు అంధించానని, ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం వచ్చిందని మీరు ఆదరించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా పపథకాలు అంధించిన ఘనత సి.యం. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావున ప్రజలు మరో సారి ఆశీర్వధించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, కో-ఆప్షన్ మెంబర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, అశోక్, చెరుకు సురేష్, చాంద్‌బాషా, కాటెపోగు చిన్నరాజు, వైసిపి నాయకులు జబ్బార్, రామక్రిష్ణ, రజినీకుమార్‌రెడ్డి, దేశెట్టిశ్రీను, లడ్డూ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత కోసం కాదు ఎన్నికల క్యాంపెయిన్ కోసమే మరో రెండు హెలికాప్టర్లు

**- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**- ప్రజలకు సరైన రోడ్లులేక ఇబ్బంది పడుతుంటే మరో వైపు పెత్తందారు జగన్‌రెడ్డికి మరో రెండు హెలికాప్టర్లు కావాల్సి వచ్చిందా**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రతి సభలోను పేదలు వర్సెస్ పెత్తందారులు అని చెబుతున్నాడని జగన్‌రెడ్డికి ఈ మాటలు మాట్లాడటానికి కనీస అర్హత కూడలేదని మాజీ ఎమ్మెల్యే బీసీ పేర్కొన్నారు. ఒక వైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే జగన్‌రెడ్డి మాత్రం స్వప్రయోజనాల కోసం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డికి ఒక హెలికాప్టర్ ఉన్నా కూడా రానున్న ఎన్నికల క్యాంపెయిన్‌కు ఉపయోగించుకునేందుకు భద్రతను సాకుగా చూపి ప్రజల సొమ్ముతో హెలికాప్టర్లు లీజుకు తీసుకున్నాడని ఆయన మండిపడ్డాడు. దీనికి జగన్‌కు సంఘవిద్రోహ శక్తుల నుంచి ముప్పు ఉందని సాకులు చెబుతున్నాడన్నారు. కాని అసలు విషయం ఏమిటంటే జగన్‌కు మించిన సంఘవిద్రోహ శక్తులు ఎవరు ఈ ఆంధ్ర రాష్ట్రంలోలేరని ఆయన ఆరోపించారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటుతున్నా రాష్ట్ర ప్రజలు సరైన రోడ్లులేక ఇబ్బందులు పడుతుంటే మరోవైపు పెత్తందారు జగన్‌రెడ్డికి 20కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్ కావాల్సి వస్తుందన్నారు. భద్రత కారణాల పేరుతో మరో రెండు హెలికాప్టర్లను ఈ జగన్‌రెడ్డి లీజుకు తీసుకోవడం జరిగిందన్నారు. నెలకు ఒక్కొక్క హెలికాప్టర్‌కు సుమారు రూ.1.92కోట్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రెండు నెలలకుగాను రెండు హెలికాప్టర్లకు అక్షరాల రూ.11.5కోట్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇది అక్షరాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని ప్రజల సొమ్మును నీళ్లలాగా ఖర్చు చేస్తున్న జగన్‌రెడ్డి సిగ్గులేకుండా మళ్లీ పేదల పక్షమని మాట్లాడుతుండడం చాలా దారుణమన్నారు. మూడు నెలల్లో గద్దె దిగే ఈ జల్సా రాయుడికి ఇవన్నీ అవసరమా అని ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలియజేశారు.

## ఎమ్మెల్యే ప్రారంభించిన శిలాఫలకం ధ్వంసం



**మద్దికెర, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఈ నెల 20వ తేదీన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా శిలాఫలకాన్ని ప్రారంభించడం జరిగింది. మద్దికెర నుండి బొజ్జనాయిని పేట వరకు తారురోడ్డు 2.60కి.మీలు, 228.99లక్షల రూపాయల వ్యయంతో రోడ్డును నిర్మింపచేశారు. గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి సమయంలో శిలాఫలకాన్ని ధ్వంసం చేసి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు. అయితే వైసిపిలో ఉన్నటువంటి వర్గపోరు నాయకులు ధ్వంసం చేశారా..లేక ప్రతిపక్షంలో ఉన్నటువంటి వారు ధ్వంసం చేశారా..అనేది తెలియాల్సి ఉందని అన్ని గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికీ అతితక్కువ కాలంలోనే ఎన్నికలు సమీపిస్తున్న వేళలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరమని పలువురు అన్నారు. మండలంలో శిలాఫలకం పగలగొట్టడం ఇదే మొదటిసారి కావడంతో చర్చనీయాంశమైంది.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎంఎల్ఏ



**మంత్రాలయం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కౌతాళం మండలం బదినేహాలు గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు అనేవ్యక్తి గత సంవత ్సరం ఆగస్టు 18వ తారీఖున అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి వీరి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం ప్రభుత్వానికి సిఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేయించారు. ప్రభుత్వం వీరి కుటుంబానికి రూ.3 లక్షలు మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నగదును ఎంఎల్ఏ శుక్రవారం మృతి చెందిన వ్యక్తి భార్య అయిన తిరుమలమ్మకు రాంపురంలో అందజేశారు. ప్రభుత్వం తరుపున నగదును మంజూరు చేయించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బదినేహాలు వైసిపి నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగనోట్ల చెలామణి కేసులో ఏడు సంవత్సరాల కఠినకారాగార శిక్ష



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** దొంగనోట్ల మార్పిడి చెలామణి కేసులో డి వెంకట మణికంఠ నంద్యాల టౌన్ దూదేకుల రాజు, దూదేకుల శ్రీనివాసులు నంద్యాల టౌన్‌లను అరెస్టు చేశామని కోర్టుకు హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.20 జరిమాన, 7 సంవత ్సరాలు కఠినకారాగార శిక్ష విధిస్తు నంద్యా ్యల ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి డి అనురాధ అదేశించారని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఎగ్జిబిషన్ బుకింగ్ వద్ద రూ.100 నోటు ఇచ్చి టిక్కెట్ తీసుకొని లోపలికి వెళ్లాడు. ఎగ్జిబిషన్ కౌంటర్ నకిలీదని తేలింది. అంతేకాక మూడు కౌంటర్లలో 100లు ఇచ్చి చిల్లర తీసుకొని ఉన్నట్లుగా గమనించి సదరు వ్యక్తిని అడగగా అతను మాయమాటలు చెప్పి మెయిన్ గేట్ నుండి పారిపోవడం జరిగిందని ఈవిషయం త్రీటౌన్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఐఓ ఇస్మాయిల్ చార్జీషిట్ దాఖలు చేశారు. తదుపరి కేసుల విచారణలో సాక్షులు బ్రీఫింగ్‌చేసి కోర్టు నందు ప్రవేశపెట్టగా కోర్టు 7 సంవత ్సరాలు కఠినకారాగార శిక్ష విధించిందని తెలిపారు.

## తప్పుడు కుల ధృవీకరణతో టీచర్ ఉద్యోగం : విచారణ చేపట్టాలి

**-కలెక్టరు అదేశాలు అమలుపరచాలి**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని నందికోట్కూరుకు చెందిన బిసి మేదరి కులానికి చెందిన తుమ్మల గోవిందరాజులు అనే వ్యక్తి ఎస్టీ ఎరుకలిగా తప్పుడు కుల ధృవీకరణ తీసుకొని తిమ్మసారి గోవిందరాజులుగా కొనసాగుతూ పూడూరు ప్రాధమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న ఈవ్యక్తిపై జిల్లా కలెక్టరు ఇచ్చిన అదేశాలను అమలు చేసి న్యాయం చేయాలని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె సతీష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరు ఇచ్చిన అదేశాలు ఆర్‌సి నం.సి6/994/ఎం/2022 మేరకు ఇచ్చిన అదేశాలను అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఆర్డీఓకు నందికోట్కూరు తహశీల్దార్‌కు కలెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు వెంటనే విచారణ చేసి నివేదిక సమర్పించాలని సతీష్‌కుమార్ వినతిపత్రాన్ని అందజేశారు.

## టిడిపి నాయకుల మాయమాటలు నమ్మవద్దు

**:-రెండు నెలలు వాలంటీర్లు కష్టపడాలి:-ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



మంత్రాలయం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: టిడిపి నాయకులు ఇంటింటికి వచ్చి వారుచెప్పే మాయమాటలు నమ్మవద్దని, రెండు నెలలు వాలంటీర్లు కష్టపడితేరాబోయే ఎన్నికల్లో సునాయాసంగా గెలుపొందవచ్చని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంఎల్ఏకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుకే గ్యారెంటీ లేనప్పుడు మిగతా టిడిపి నాయకులు ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తారని విమర్శించారు. మరోసారి తిక్కారెడ్డి మీ ఇంటికి వచ్చినప్పుడు మీకు ఎంతాస్థి ఉందని అడగాలని ప్రజలకు సెలవిచ్చారు. టిడిపి నాయకులు రాత్రి సమయాల్లో ఇంటింటికి తిరుగుతారన్నారు. వైసిపి నాయకులు మాత్రం పగటి సమయంలో ధైర్యంగా ప్రజలమధ్య తిరుగుతామన్నారు. మా కుటుంబం ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామన్నారు. మూడుసార్లు ఎంఎల్ఏగా గెలిపించిన నా నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేమ్మారు. ఎల్లప్పుడూ ప్రజలకు ఋణపడి ఉంటామన్నారు. అనంతరం వాలంటీర్లకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ భీమయ్య, మల్లికార్జున, జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎస్ఐ గోపినాథ్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎం పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో బుగ్గనను ఇంటికి సాగనంపుతారు



**ప్యాపిలి పిబ్రవరి23(ప్రభాతవార్త):** రానున్న ఎన్నికలలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గనను ప్రజలు ఇంటికి సాగనంపడం ఖాయమని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ప్యాపిలి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో శుక్రవారం బాబు ష్యూరిటి..భవిష్యత్తు గ్యారంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. టిడిపి, జనసేన ప్రభుత్వ ఏర్పడిన తరువాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, ఇంటిలో ప్రతి మహిళకు నెలకు రెండున్నర వేల రూపాయలను అందిస్తామని ప్రకటించారు. వైకాపా ప్రభుత్వహయంలో జరిగిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చివేశారని వాపోయారు. పనులు పూర్తి కాకుండనే ఆర్థికశాఖ మంత్రి ప్రారంబోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆర్భాటాలు తప్ప నియోజకవర్గంలో బుగ్గన చేసేందేమి లేదని విమర్శించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా టిడిపి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వం ప్రతి పథకాన్ని స్కాంగా మార్చిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీపి రాఘవేంద్ర, మురళిక్రిష్ణగౌడు, అంకిరెడ్డి, గొల్ల రామ్మోహనన్, చిన్న సుంకయ్య, ఎస్.కె.వలి, మౌలాలిరెడ్డి, గండికోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 26న రైల్వే అమృత్ భారత్ స్టేషన్ పథకం ప్రారంభం

**- వీడియో కాన్ఫరెన్స్‌లో బటన్ నొక్కి ప్రారంభించనున్న పీఎం నరేంద్రమోదీ - రైల్వేస్టేషన్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వర్లు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** దక్షిణమధ్య రైల్వే గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఆదోని రైల్వేస్టేషన్ ప్రవేశ ద్వారం ముందు అమృత్‌భారత్ స్టేషన్ పథకం అనే కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా బటన్ నొక్కి స్టోన్ ప్రారంభిస్తున్నట్లు రైల్వే స్టేషన్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆదోని రైల్వే స్టేషన్‌లోని తన కార్యాలయంలో సూపర్‌వైజర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుంతకల్ రైల్వే డివిజన్‌లో భాగంగా ఆదోని కూడా ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ అమృత్‌భారత్ స్కీం కింద 15 స్టేషన్లు, 24 ఆర్‌యూబి (రైల్వే అండర్ బ్రిడ్జ్)లు ఎంపికయ్యా యన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధే ధ్యేయంగా ప్రయాణికుల సంక్షేమం కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నారన్నారు. రైల్వేస్టేషన్ ముందు భాగాన ఆరీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామని, ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫౌండేషన్ స్టోన్ వేస్తున్నట్లు స్టేషన్ మేనేజర్ తెలి పారు. రైల్వే అధికారులు వారివారి ఏర్పాట్లలో బిజీగా ఉండాలని ఆ యన సూచించారు. రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ మో హన్‌రంగ, ఎలక్ట్రికల్ ఎస్ఎస్ఈ హనుమంతురావు, ఐఓడబ్ల్యూ ఇంజనీర్ తేజేశ్వర్‌రెడ్డి, జేఈ నాయుడు, ఎస్ఎస్ఈ జాన్‌ఆంతోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న జరిగే జయహో బిసి సభను విజయవంతం చేయండి




**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ఈనెల 25న 10 నియోజకవర్గాల ఇంచార్జ్ ల అధ్వర్యంలో జయహో బిసి సభను కర్నూలులో ఎంఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, బిసిసెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి బీద రవీంద్ర, రాష్ట్ర బిసి ముఖ్యనాయకులు పాల్గొంటారని తెలిపారు. జయహో బిసి సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం గూడురులో కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ ఆకెపోగు ప్రభాకర్, ఎమ్మిగనూరు ఇంచార్జీ బివి జయనాగేశ్వర్‌రెడ్డి, టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, యల్లయ ్య, కళ్యాణ్, రఘు, సుబ్బరాయుడు, శాంతిరాజు గార్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర ్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ ఇంతవరకు ఏ పార్టీ కూడ బిసిలను పట్టించుకున్న పాపానపోలేదు నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి బిసిలకు ఓటు విలువ తెలియజేసి బిసిలకు స్థానిక సంస్థల్లో 36 శాతం రిజర్వేషన్లు కల్పించి బిసిలను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. జయహో బిసి కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసుకొని ఇప్పుడు పార్లమెంటు స్థాయిలో ఈకార్యక్రమంలో విజయవంతం చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేద్దాం. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం.